నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
14 అక్టోబర్ 2025


# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

- **అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
- **ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 55**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు):** (అక్టోబర్ 13): ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటో రియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత,బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం జగిత్యాలచే జారీ చేయునైనది.

# గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన బుర్ర భువన కు సన్మానం



- **సన్మానించి అభినందనలు తెలిపిన టిఆర్టిఎఎ TRTF రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్**

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ TRTF రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ కుమార్తె కుమారి బుర్ర భువన గ్రూప్ 2 కు ఎంపికై, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ గా నియమితులు కాబోతున్న సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కటకం రమేష్ రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకి శీల ప్రభాకర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్నగారి నారాయణ, టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కార్యవర్గం కుమారి బుర్ర భువన ను ఆత్మీయ సత్కారం చేసి, అభినందించి, ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కటకం రమేష్ మాట్లాడుతూ. కుమారి బుర్ర భువన ఒకటి కాదు. రెండు కాదు, ముచ్చటగా మూడు ఉద్యోగాలు గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, లకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.నిజంగా కుమారి భువన కు జన్మనిచ్చిన తల్లిదండ్రులు అదృష్టవంతులు మరియు అభినం దనీయులనీ అన్నారు. ఇదే స్ఫూర్తి, పట్టుదలను కొనసాగిస్తూ కుమారి బుర్ర భువన సివిల్ సర్వీసెస్ సాధించాలని ఆశీర్వదించారు. యువత చెడు దారి పట్టకుండా చిన్ననాటి నుండే మంచి లక్ష్యాలను, ఎంచుకొని, ఉన్నతమైన ఉన్నతమైన గమ్యాన్ని చేరేవరకు విశ్రమించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు, టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతుగంటి రమేష్, కోల వినయ్ కుమార్, గాజెంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, గుగులోత్ రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్, పులి ప్రవీణ్ కుమార్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్, లక్కే లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను తక్షణమే తొలగించాలి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఉద్యోగం నుండి తొలగించి, ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అంబేద్కర్ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి పెద్ద పల్లి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి అడ్డుకోవడం, కుల వివక్ష చూపడాన్ని వారు తీవ్రంగా ఖండించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలే గౌరవిస్తుంటే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని దళిత సంఘాలు జిల్లా కలెక్టర్ ను కలిస్తే చులకనగా మాట్లాడారని అన్నారు. సుల్తానాబాద్ మండలం లోని ఓ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆయన అడ్డుకోవడాన్ని తప్పుపట్టారు. జిల్లా కలెక్టర్ ను కలవడానికి వెళ్లిన దళితుల పట్ల కూడా ఆయన కుల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి ,వర్ధంతి వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహిస్తుంటే పెద్ద పల్లి లో మాత్రం అందుకు భిన్నంగా పూలదండ వేసి చేసుకోవాలని అనడం ఆయన అంబేద్కర్ ను అవమానించడమేనని తెలిపారు. ఆయనపై ప్రభుత్వం విచారణ చేసి కలెక్టర్ ఉద్యోగం నుండి తొలగించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య , తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,బద్ది మురళీధర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్, దామ కొండయ్య, ఉయ్యాల శేఖర్, సిరికొండ రాములు, కండ్లే గంగాధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

- **"పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు - జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** (అక్టోబర్ 13):పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమ-రవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ Essay Writing Competition నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయ బడతాయి.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా ,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి గారు సూచించారు.

**వ్యాసరచన అంశం**

Drugs Menace: Role of Police in Prevention and How Students Can Stay Away from Drugs (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

**పోటీలో పాల్గొనే విధానం**

1.కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి: https://forms.gle/jaWLdt2yhNrMpe3eA 2.మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయండి. 3.వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం లేదా PDF ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి.

# జగిత్యాల జిల్లా దరూర్ అర్ద రాత్రి దొంగల హల్చల్

**జగిత్యాల జిల్లాలో చోరీ.. 7 తులాల బంగారం , 10 తులాల వెండి ఆభరణాలతోపాటు రూ.2లక్షల 70 వేల నగదు, ఒక బైకు మాయం....**



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల (అక్టోబర్ 13) :** జగిత్యాల అర్బన్ గ్రామం ధరూర్లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఐదు ఇండ్లలో చొరబడి సుమారు 7 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలతోపాటు రూ.2లక్షల 70 వేల నగదు, ఒక బైకును అపహరించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంస్య పథకం సాధించిన శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థి

**69వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టైక్వాండో పోటీల్లో**



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** (అక్టోబర్ 13):69వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టైక్వాండో పోటీలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్వా గార్డెన్స్ లో ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో స్థానిక జగిత్యాల పట్టణంలోని శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థి బొల్లె రోషన్(14 సంవత్సరాల విభాగంలో) కాంస్య పథకం సాధించాడు. ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన అభినందన సభలో జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ చక్రధర్ రావు , జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ గాదే సంతోష్ , ప్రెసిడెంట్ గంగారావు గ, శ్రీ వాగ్దేవి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి సింగం సుమితా రాణి , కోచ్ దావనపల్లి రాహుల్ కుమార్ , జగిత్యాల జిల్లా తైక్వాండో కోచ్ లు బొల్లె రోషన్ ను అభినందించడం జరిగింది.ఈ పోటీల్లో నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీమతి ఎం నాగమణి మరియు జగిత్యాల జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ గాదే సంతోష్ బొల్లె రోషన్ కు కాంస్య పథకాన్ని అందించారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

**పుల్లెల జగన్ డిమాండ్**



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్ ) :** గన్నేరువరం మండలం కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్ మోహన్ ఆధ్వర్యంలో స్థానిక రైతుల తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రంను పరిశీలించి మీడియాతో మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి పది రోజులు అవుతున్నదని, వడ్లు ఎండి తేమ శాతం కూడా వచ్చాయని, వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వడ్లు తడిసి రైతలు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని, గౌరవ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గౌరవ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. గ్రామం లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, కుక్కలు వడ్ల మీద కప్పిన పరాదాలను చింపి వేస్తున్నాయని పెద్ద గాలులకు పరదాలు కొట్టుకుపోతున్నాయని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో కాంతాల కొండల్ రెడ్డి కాంతాల రాంభూపాల్ రెడ్డి కూన నర్సయ్య మిద్దె లచ్చిరెడ్డి చింతల మునీందర్ రెడ్డి కాంతాల సుమన్ రెడ్డి మందాల రాజకుమార్ పబ్బతి నీరజ వెదిర బొందవ్వ మందాల ఉమా రైతులు పాల్గొన్నారు.

# అధిక లాభాపేక్షతో ప్రజలు మోసపోతున్న వైనం

- జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు
- అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయక ప్రజలు మోసపోతున్నారు



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ (అక్టోబర్ 13) :** ఫేక్ యాప్ ల ద్వారా అధిక లాభాపేక్షను ఎర చూపి, గ్రామీణ ప్రజలతో పాటు వివిధ హోదాల్లో ఉన్నవారు సైతం మెట్ ఫండ్, యు బిట్ లలో చైన్ విధానంలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు. పెట్టుబడి దారులకు విదేశీ టూర్లు, లక్సరీ వసతుల పేరిట అమాయక ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు. గతంలో ఫైనాన్స్ కంపెనీలు రెగ్యులేటరీ లేదు..ప్రస్తుతం క్రిప్టో కరెన్సీ పేరిట నకిలీ యాప్లు, వెబ్సైట్లు విస్తరించాయి. ఆర్ బి ఐ అనుమతులు లేకుండా చేపట్టే ఏ ఆర్థిక కార్యక్రమాలు అయినా చట్ట విరుద్ధమే. కేవలం జగిత్యాల జిల్లా లోనే సుమారు 1000 కోట్లు మోసపోయినట్లు లెక్కలు చెబు తున్నాయి. పెట్టుబడులు పెట్టిన వారికి ఏవిధమైన రశీదులు లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు. క్షణాల వ్యవధిలో యాప్ లు తొలగిస్తూ ఆధారాలు లేకుండా చేస్తున్నారు. జగిత్యాల పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేయడం అభినందించదగ్గ విషయం. నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోయిన వారు పోలీసుల దృష్టికి వచ్చేది ఒక్క శాతం కూడా లేదు.. ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, జూదం అరికట్టేందుకు చర్యలు చేపడుతోంది. చట్ట పరమైన చర్యలు తీసుకోవడం తో పాటు, రికవరీ అవుతుందో లేదో అని భయపడి కేసు పెట్టేందుకు ముందుకు రావడం లేదు. నకిలీ యాప్ లలో అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించిన వారి ఆస్తులు జప్తు చేయాలి. పోలీసులు కేసులు నమోదు చేయడంతోపాటు రికవరీ చేస్తామనే విశ్వాసం బాధితుల్లో కల్పిస్తేనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తారు. రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు తగ్గిపోయి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఆర్ బి ఐ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలు దేశ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. దేశ రక్షణ తో పాటు ఆర్థిక వ్యవస్థ రక్షణ కూడా ప్రధానం. రాష్ట్ర పరిధిలో ఏ మేరకు నిలుపుదల చేస్తాం.. అని పరిశీలించి ఆర్థిక మోసాలు అరికట్టేలా చర్యలు చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర హోమ్ శాఖ, ఆర్థిక శాఖ సైతం నకిలీ యాప్ లు, వెబ్సైట్ లలో పెట్టుబడులను అరికట్టేలా చొరవ తీసుకోవాలి. నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోవడం జగిత్యాల జిల్లాకే పరిమితం కాలేదు. బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని, ఆర్థిక నేరాలు చేసిన వారి ఆస్తులు జప్తు చేయాలి. పోలీసులు సుమోటోగా విచారణ చేపట్టాలి. రాష్ట్ర స్థాయిలో పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఆర్థిక నేరాల వ్యవహారాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్న..

# కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



- జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ : (అక్టోబర్ 13):** జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని KGBV స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ సందర్శించారు. పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, స్టోర్ రూమ్ ,వంట గది శుభ్రత, విద్యార్థినుల ఆరోగ్య వివరాల పట్టిక ,హాజరు పట్టికను తదితర అంశాలను పరిశీలించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులతో స్టాఫ్ రూం లో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థినుల అభ్యాసం,హాజరు, తదితర సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి,పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో వసతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. పాఠశాలలో వాటర్ సమస్య,డ్రైనేజీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ,డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని,అధికారులతో మాట్లాడానని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. నీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చెట్పల్లి సుధాకర్ ,చందా పృథ్వీ,బోయినపల్లి ప్రశాంత్ రావు,మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ కవిత,ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి
- రుద్రంగి మండల పరిధిలో వరి ధాన్యం, కొనుగోళ్లు ప్రారంభం
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,మానాల మోహన్ రెడ్డి సహకారంతో సమస్యలు వెంటవెంటనే పరిష్కరిస్తాం



**నేటిసాక్షి ప్రతినిధి రుద్రంగి :** రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం, ఎక్కువ ధర ఇస్తామని నమ్మబలికే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. మానాల రైతు వేదిక వద్ద ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్న రెడ్డి తో కలిసి రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి ఫ్యాక్స్జన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కౌలు రైతులకు భరోసా వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని , రైతులకు ఇబ్బంది కలగకుండా నేటి నుండే కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించామని, రైతులు వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కల్లాల వద్దనే ధాన్యాన్ని ఎండబెట్టుకొని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలులో తూనికల తారుమారు, రేట్ల విషయంలో అవకతవకలు జరుగుతే వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానాల మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలు, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, మానాల ఫాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుం జలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్లు జక్కు లింగన్న, జూల భూమన్న, బానోత్ గంగాధర్, మాజీ వైస్ చైర్మన్న పిసరి భూమన్న, నాయకులు జక్కు మోహన్, జక్కు వంశీ, జక్కుల లక్ష్మీనారాయణ, ఇప్ప మహేష్, నారాయణ గౌడ్, తూమ్ రవీందర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హోమియోపతి వైద్య కళాశాలలో హోమియోపతి ఎక్స్పో

- రామంతపూర్ హోమియోపతి వైద్య కళాశాలలో హోమియోపతి ఎక్స్పో
- పాత్రికేయుల సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ యన్ లింగరాజు



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 13 :** హైదరాబాద్ రామాంతపూర్ లోని జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ నెల 17, 18వ తేదీన హోమియోపతి ఎక్స్పో-2025 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ లింగరాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎంబీబీఎస్ వైపే కాదు అంతకంటే అద్భుతంగా హోమియోపతి వైద్యం ఉంటుందని ఈ నెల 17, 18న జరిగే హోమియోపతి ఎక్స్పో లో హోమియోపతి వల్ల ఎన్నో వ్యాధులకు ఉన్న అద్భుతమైన చికిత్స విషయాలు, హోమియోపతి వైద్యం అభ్యసించడం వలన ఉపయోగాలు ప్రజలకు, 9వ, 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియచేయుటకు ఈ హోమియోపతి ఎక్స్పో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించడం జరుగుతుందని తప్పకుండా ప్రజలు, విద్యార్థులు ఈనెల 17, 18న జరిగే హోమియోపతి ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని హోమియోపతి వలన కలిగే లాభాలను, ఇక్కడ అందిస్తున్న వైద్య విషయాలను, ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను తెలుసుకోవాలని ప్రినిపాల్ లింగరాజు తెలియచేశారు ఈ సమావేశంలో డాక్టర్ ఎం లింగరాజు ప్రిన్సిపల్ అండ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఈ కృష్ణమూర్తి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పార్థసారథి ప్రోగ్రాం ఇన్చార్జ్ పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా మిషన్ భగీరథ నూతన EE గా ..

జానకి బాధ్యతలు



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ (అక్టోబర్ 23) :** జగిత్యాల జిల్లా మిషన్ భగీరథ నూతన EE గా జానకి నియమితులాయారు. ఈ మేరకు సోమవారం మిషన్ భగీరథ కార్యాలయంలో ఈ ఈ గా ఆమె బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట De జలందర్ రెడ్డి, Ae లు రాజశేఖర్,దీపక్ ఉన్నారు.

# కాంగ్రెస్ కు ఓటు వేస్తే మళ్లీ మోసపోయినట్టే

టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప ఎంకన్న



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం నాడు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప ఎంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పడ్డ బాకీ కార్డులను కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గంప వెంకన్న మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అమలు చేయాలి చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు పోవాలని గంప ఎంకన్న డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు పుల్లల లక్ష్మణ్ గురుకుల కొండాపూర్ మాజీ ఎంపీటీసీ అంజనేయులు మాజీ డైరెక్టర్ గొల్లపల్లి రవి బి .ఆర్ .ఎస్ మహిళ సమైక్య కుసుంబ నవీన ఆటిక్కం రవి గూడూరి సురేష్ పాలెం అంజి తదితరులు పాల్గొన్నారు

# కిషన్ రావు పల్లెలో పోషణ మాసం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని కిషన్ రావు పల్లె గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా మనం తీసుకునే ఆహారంలో ఉండే విటమిన్ల, రక్తహీనత మరియు పిల్లల ఎదుగుదల గురించి సోమవారం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎన్ .భాగ్యలక్ష్మి, ఆయా మున్నాబి, మరియు తల్లులు వారి పిల్లలు పాల్గొనడం జరిగింది.

# టపాకాయల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** దీపావళి సందర్భంగా విక్రయించే టపాకాయల విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తాసిల్దార్ పార్వతి అన్నారు ఈ సందర్భంగా టపాకాయలు విక్రయించే స్థలాన్ని పరిశీలించారు గడ్డం వారి పల్లి రోడ్డులో గల బైసాని కళ్యాణ మండపం ఎదురుగా టపాకాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని ఆయా స్థలాల్లో నిబంధనలను పాటించి విక్రయాలు జరగాలని అన్నారు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ముఖ్యంగా అగ్ని మాపక నిరోధన యంత్రాలను ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో విజయ్ కుమార్ రెడ్డి సర్వేయర్ మురళి టపాకాయల దుకాణాల యజమానులు లక్ష్మీనారాయణ కృష్ణమూర్తి శబరిష్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో సిపిఆర్ పై అవగాహనా కార్యక్రమం



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** (అక్టోబర్ 13):కార్డియో పల్మనరి రిసాసిటేషన్ (సిపిఆర్ )వారోత్సవాలు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్లో లో సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మరియు జిల్లా అధికారులు, వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సిపిఅర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కార్డియాక్ అరెస్ట్ వల్ల చాలా మంది యుక్త వయసులోనే మరణిస్తున్నారని అందరూ సిపిఅర్ పైన అవగాహన కలిగి ఉన్నట్లైతే కార్డియాక్ అరెస్టు వచ్చిన వారిని 10 పర్సెంట్ ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం రోజులు జిల్లాలో అన్నీ చోట్లా సి పి అర్ పైన విస్తృతమైన అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. డాక్టర్ లవ కుమార్, డాక్టర్ నరేశ్ మన్న క్వీన్స్ తో డెమో చేసి చూపించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అందరీ చేత ప్రతి ఒక్కరూ తన ఆరోగ్యం పట్ల మరియు తోటి వారి ఆరోగ్యం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజా గౌడ్, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, ట్రైని అదనపు కలెక్టర్ కే. హరిణి,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేశ్, డి ఆర్ డి ఓ రఘువరన్ వివిధ జిల్లా అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం.హరిత



**నేటిసాక్షి ప్రతినిధి సిరిసిల్ల:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.హరిత దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 48, పంచాయితీ రాజ్ శాఖకు 11, ఎస్పీ కార్యాలయానికి 5, ఉపాధి కల్పనాశాఖకు 4, సిరిసిల్ల మున్సిపాలిటీ, విద్యా శాఖకు 3 చొప్పున, పౌరసరఫరాలు, మత్స్య, వైద్యారోగ్య, రవాణా, సంక్షేమ, వేములవాడ మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

- అక్టోబరు 10 నుంచి నవంబరు 22 వరకు రచ్చబండ
- అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు
- నవంబరు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీల నిర్వహణ
- నవంబరు 23నజిల్లా కేంద్రాలకు చేరనున్న సంతకాల పత్రాలు
- నవంబరు 24న జిల్లా కేంద్రాల నుంచి విజయవాడకు తరలింపు
- చంద్రగిరిలో నేతలకు దిశ, నిర్ధేశం చేసిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** గత ప్రభుత్వంలో నిర్మించిన కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, యథేచ్ఛగా సాగుతున్న కల్తీ మద్యం విషయాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లడానికి పార్టీ కేంద్రకార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చేపట్టే ప్రజా ఉద్యమంకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు. చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఎంఆర్ కల్యాణమండపంలో సోమవారం జరిగిన ప్రజా ఉద్యమ సన్నాహక సభకు హాజరైన పార్టీ శ్రేణులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అన్యాయాలతో పాటు వైద్య విద్యను పేద ప్రజలకు దూరం చేసిన విధానాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా కృషి చేయాలన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి, గవర్నర్‌కు సమర్పించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 60వేల సంతకాలు సేకరించాల్సి ఉందని, అందులో చంద్రగిరి నియోజకవర్గం గడువులోపల పూర్తి చేయడానికి అందరూ సన్నద్ధం కావాలన్నారు. పేద వారికి మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే అవకాశం వున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉచితంగా వైద్యవిద్య అభ్యసించేందుకు వీలుగా 17 మెడికల్ కాలేజీలను కట్టించారన్నారు. అందులో 5 కళాశాలలను ప్రారంభించి తరగతులు నిర్వహిస్తుండగా మరో 12 కాలేజీలు నిర్మాణంలో వివిధ దశల్లో ఆగిపోయాయన్నారు. ఆ పనులు పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తే పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు లభిస్తాయని, ఆ కాలేజీలకు అనుబంధంగా నడిచే ఆసుపత్రుల్లో నెలకు ఒక లక్ష మంది వైద్యం చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అలాంటి కళాశాలలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు అన్యాయం చేస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పటు ప్రజలను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అందుకే కోటి సంతకాల సేకరణతో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలోకి వెళ్లి 500 నుంచి 600మందిని కలసి మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించి సంతకాలు సేకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా చంద్రగిరి నుంచి ముందుగా పూర్తి చేసేవారమని, ఈ కోటి సంతకాల విషయంలో కూడా ఇచ్చిన గడువు కంటే ముందే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రజా ఉద్యమం షెడ్యూల్ ఇదీ...

మెడికల్ కాలేజీల అంశంపై ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ చేపడుతున్న ప్రజా ఉద్యమంకు వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం షెడ్యూల్ విడుదల చేసింది. అందులో భాగంగా అక్టోబరు 10 నుంచి నవంబరు 22 వరకు దశల వారీగా నిరసనలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు కోటి సంతకాల సేకరణ చేయడంతో పాటు అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, నవంబరు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీల నిర్వహణ, నవంబరు 23నజిల్లా కేంద్రాలకు సంతకాల సేకరణ పత్రాలు తరలించడం, నవంబరు 22న జిల్లా కేంద్రాల నుంచి విజయవాడకు తరలించడం వంటి కార్యక్రమాలను చేయాలని క్యాడర్‌కు సూచించారు. ఈ విషయాను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియపరిచారు.

### పోస్టర్ల ఆవిష్కరణ..

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. వైసిపి అధినేత జగన్ సూచనల మేరకు ప్రతి పంచాయతీలో సంతకాల సేకరణ జరగాలన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండాలలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు కొత్త పాటి మునీశ్వరరెడ్డి,కొటాల చంద్రశేఖర్ రెడ్డి,యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, , సింహాల మోహన్, నాగార్జున రెడ్డి, నంగా నరేష్ రెడ్డి,జిల్లా పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ నాయకులు, పలువురు ఎంపీపీలు హేమేంద్రకుమార్ రెడ్డి , మూలం చంద్రమోహన్ రెడ్డి,ఎ వి బ్రహ్మానందం రెడ్డి, పూతలపట్టు లోక,బాలం యుగంధర్ రెడ్డి,రెడ్డెప్ప, వైస్ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ డీకే అరుణమ్మ చిత్రపటాలకు పాలాభిషేకం



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 13 :** నారాయణపేట జిల్లాను ధన ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపిక చేసినందుకుగాను మరికల్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఇంద్ర గాంధీ చౌరస్తాలో బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు అరుణమ్మ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఈ ధన ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపికైన 100 జిల్లాల అభివృద్ధికి ఏడాదికి 42 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని, వీటిలో మన తెలంగాణ నుంచి ఎంపికైన 4 జిల్లాలకు 960 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. ఈ నిధులను ముఖ్యంగా నారాయణపేట లో వ్యవసాయం, రైతుల అభివృద్ధికి ఖర్చు చేయనున్నారు. ఈ ధన దాన్య కృషి యోజన పథకం అమలులో భాగంగా ఎంపిక చేయబడిన జిల్లాలలో జిల్లా స్థాయిలో ఒక నోడల్ ఆఫీసర్, కేంద్ర ప్రభుత్వం తరపున ఒక ప్రత్యేక అధికారి ఉంటారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేణుగోపాల్. మాజీ మండల అధ్యక్షుడు మాజీ ప్రజాప్రతినిధులు మండల ప్రధాన కార్యదర్శులు మండలంలోని బూత్‌అధ్యక్షులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది
## ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్...



**నేటిసాక్షి ప్రతినిధి సిరిసిల్ల:** జిల్లాలో హెూమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన సుధాకర్ కుటుంబ సభ్యులకు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో హెూమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 15,000/- ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ ఈసందర్భంగా"పోలీసు శాఖ ఎల్లప్పుడూ తమ సిబ్బంది మరియు వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టు చీఫ్ మీద దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో
## కలెక్టర్ కార్యాలయం వద్ద ర్యాలీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి. అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్జిలతో విచారణ చేయించాలన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అనంతరం కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్చార్జి వావిళ్ళ శివయ్య, దేవదాసు తిరుపతి ఎమ్మార్పీఎస్ నాయకులు మాసారుపు గోపి, కారుమంచి మధు తదితరులు పాల్గొన్నారు

# నీట్ 2025లో ఆక్స్ఫర్డ్ ,అభ్యాస స్కూల్ విద్యార్థుల విజయ గాథ




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) : (అక్టోబర్ 13) :** జగిత్యాల జిల్లాకు గర్వకారణంగా, ఆక్స్ఫర్డ్ మరియు అభ్యాస స్కూల్ విద్యార్థులు. ఇటీవల వెలువడిన NEET 2025 ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. ప్రముఖ మెడికల్ కళాశాలల్లో సీట్లు పొందడం ద్వారా తమ ప్రతిభను మరోసారి నిరూపించారు. గౌరిశెట్టి సమన్వి – సింగరేణి మెడికల్ కాలేజ్, రామగుండం, బండారి నిక్షిప్త– గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, జగిత్యాల, మోర ప్రద్యుమ్న్ –C.M.R మెడికల్ కాలేజ్, హైదరాబాద్ లో సీట్లు సాధించారు. ఈ విజయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు పాఠశాల కరస్పాండెంట్ భోగ రవిప్రసాద్ – శ్రీదేవి గారు,ఆధ్యాపక బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ –రానున్న రోజుల్లో మన ఆక్స్ఫర్డ్ ,అభ్యాస స్కూల్స్ నిజమైన డాక్టర్స్ ఫ్యాక్టరీగా మారబోతున్నాయి. ప్రతి సంవత్సరం విద్యార్థులు తమ మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీట్లు సాధించడం పాఠశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనం," అని గర్వంగా తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
మంగళవారం
14 అక్టోబర్ 2025

# సూపర్ జి.ఎస్.టి. 2.0ను సద్వినియోగం చేసుకోండి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి టౌన్ క్లబ్ కూడలి వరకు నగరపాలక సంస్థ, జిఎస్టి సిబ్బంది స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ సూపర్ జి.ఎస్.టి. 2.0 పై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశలా మేరకు సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించామని, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించామని తెలిపారు. స్కూటర్ ర్యాలీ ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఎస్.టి. పన్ను రేటును రెండు స్లాబ్‌లుగా మార్చాయని, అంటే 28శాతం నుండి 18 శాతం మరియు 12 నుండి 5 శాతం కి తగ్గించబడిందని తెలిపారు. అలాగే కొన్ని వస్తువులు 0% అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ సూపర్ జి. ఎస్. టీ 2.0 తగ్గింపుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక, జి.ఎస్.టీ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాల రక్ష భవన్ ద్వారా నాకు డబ్బులు ఇప్పించగలరు

**మూడు సంవత్సరాల నుండి ఆఫీసుకు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు**

**బాధితురాలు కిష్టాపురం మహేశ్వరి**



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 13 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న బాల రక్ష భవన్ కార్యాలయం ద్వారా నాకు డిపాజిట్ చేసిన డబ్బులు ఇప్పించగలరని బాధితురాలు కిష్టాపురం మహేశ్వరి సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ ని కోరుతున్నామ ని సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలు కిష్టాపురం మహేశ్వరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నారాయణపేట జిల్లా బాల రక్షక భవన్ చైల్డ్ లైన్ ఫీల్డ్ ఆఫీసర్ ఫీల్డ్ రాజకుమార్ ఆఫీసర్ గారు 2022లో మరికల్ వాస్ అయిన వంటి ఒక అమ్మాయిని బాల చైన్ ఫీల్డ్ ఆఫీసర్ గారు మరికెల్లో ఒక అమ్మాయి షాపులో పనిచేస్తున్నంగా అమ్మాయిని ఏజ్ తక్కువ ఉందన్న ఫీల్డ్ ఆఫీసర్ గారు బాల రక్ష భవన్ కి తరలించారు అయితే అమ్మాయి పేరు మీద పదివేల రూపాయలు డిపాజిట్ చేయాలని చెప్పారు అయితే ఆ అమ్మాయి మేజర్ తర్వాత ఆ డబ్బులు తిరిగి ఇస్తామని సార్ చెప్ప అమ్మాయి మేజర్ అయినా తర్వాత డబ్బులు డిపాజిట్ చేసిన డబ్బులు అడిగితే మూడు సంవత్సరాలు నడుస్తున్న తిప్పించు కుంటున్నారు. ఆఫీస్ చుట్టూ గాని డబ్బులు మాత్రం ఇవ్వట్లేదు మరికల్ అమ్మాయి ఒకటే కాదు రోజుకు 20 మంది బాధితులు వచ్చిపోతూ ఉంటారు. ఆఫీసులో మాత్రం ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వరు దీని మీద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాను.

# కబడ్డీ పోటీలకు అక్షర విద్యార్థి ఎంపిక



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** జగిత్యాల జిల్లాలో 69వ పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 బాలుర కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక ప్రక్రియలో మండలం లోని అక్షర హైస్కూల్ విద్యార్థి గాలిపెల్లి నాని ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం వై.అనంత రెడ్డి, ఆశీరెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రోత్సహిస్తున్నామని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమన్వయం, జట్టు భావనను పెంపొందిస్తాయన్నారు. మండల స్థాయి కబడ్డీ జట్టులతో తలపడి ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారని, జిల్లా స్థాయిలోనూ తమ విద్యార్థి రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేసి అభినందించారు. కాగా మంగళవారం పెద్దపల్లి జిల్లాలో జరిగే కబడ్డీ పోటీల్లో నాని పాల్గొననున్నట్లు పాఠశాల పీఈటీ ఎస్.వసంత తెలిపారు.

# నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కలిసిన పేట ఎస్పీ



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 13 :** నారాయణపేట జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శాఖ పరమైన వివిధ అంశాల పై వారు చర్చించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

- **గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ: ఎస్పీ మహేష్ బి.గితే**



**నేటిసాక్షి ప్రతినిధి సిరిసిల్ల:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. .ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడా లన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగు తుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

**గువ్వల రమేష్ రెడ్డి**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రమైన చౌడేపల్లిలోని పరిపాలన భవనంలో గల తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలలో మండల అభివృద్ధి ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్షించారు నిత్యం సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజలతో సఖ్యతగా ఉండీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు ముఖ్యంగా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు మండలంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పారిశుధ్య చర్యలు క్రమం తప్పకుండా చేయించాలన్నారు గ్రామీణ ప్రాంతాల పారిశుధ్యాన్ని ప్రత్యేకించి పర్యవేక్షణలో ఉండాలన్నారు ముఖ్యంగా తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి భవనాల నిర్మాణాలపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రామచంద్రయ్య పవన్ అర్జున్ రాయల్ వేలూరు సుబ్రహ్మణ్యం బోయకొండ సుబ్బు తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీల మాధవి ఈఓఆర్డి కృష్ణవేణి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చందన పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

- **ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే మానసిక ఒత్తిడిని ఎదుర్కోగల సత్తా ఉన్నవారు**
- **విద్యార్థులకు షూస్, సాక్స్ పంపిణీ**
- **మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మానసిక, భౌతిక ఒత్తిడులను ఎదుర్కోగల సత్తా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే ఉందని గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన స్వయంగా 13 వేల రూపాయల వ్యయంతో విద్యార్థులకు షూస్, సాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి కృషి చేస్తే తప్పకుండా ఎదగగలరని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమిరే మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, సర్కారు పాఠశాలల్లో విద్యతో పాటు విలువల బోధన కూడా జరుగుతుంది. ఈ పాఠశాలలు గ్రామీణ అభివృద్ధికి పునాది వేస్తాయని అన్నారు. గ్రామీణ పాఠశాలల్లో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు జరగడం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ప్రధానోపాధ్యాయుడు పవన్ సింగ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. పవన్ సింగ్, ఉపాధ్యాయులు సంపత్ యాదవ్, మహేందర్, ధర్మయ్య, నాగమణి, నరేష్, గ్రామస్తులు అన్నాడి తిరుపతి రెడ్డి, తూముల తిరుపతి, గూడూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
14 అక్టోబర్ 2025


# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ పూరెళ్ల బాపు : (అక్టోబర్ 13):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# బిజెపి నాయకులు భక్తులను తప్పుదోవ పట్టించ వద్దు



ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**నేటిసాక్షి ప్రతినిధి రుద్రంగి :** రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ శ్రేణులు భక్తులతో కలిసి రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి నాయకులు గుడి నిర్మాణం జరుపుతుంటే రాద్ధాంతం చేస్తున్నారని ఒక వంద 50 కోట్లతో గుడి నిర్మాణం పెద్దలు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆలయ అభివృద్ధి జరుగుతుంటే కొందరు కావాలని అడ్డు కుంటున్నారని, భక్తులను తప్పుదోవ పట్టించకుండా ఆలయ అభివృద్ధికి సహకరించి పనులు సవ్యంగా జరిగేటట్లు చూడాలన్నారు. భక్తులకు ప్రత్యామ్నాయంగా రాజన్న అనుసంధాన దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో ఈనెల 11న వేద పండితుల సూచన సలహాలతో దర్శనాలను ఏర్పాటు చేస్తే దాన్ని చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఆలయ అభివృద్ధి శృంగేరి పీఠాధిపతి వారిచే వారి అనుమతులతో ప్రభుత్వం విస్తరణ పనులు చేపట్టిందని, దాదాపు 150 పిల్లర్లు నిర్మించే క్రమంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా భీమేశ్వరాలయం లో సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించి అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, తర్రే లింగం, ఇప్ప మహేష్, పల్లి గంగాధర్, చేలుకల శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, దాసరి గంగా రాజం, గండి అశోక్, కటికే హీరోజి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

- కందుకూరు మండలంలో గులాబీకి ఎదురుదెబ్బ
- కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్)



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కాంగ్రెస్ కు కంచుకోటగా మారుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఫ్యూచర్ సిటీ ఐకానిక్ గా నిలవటంతో ప్రజలు హస్తంపార్టీ వైపు మొగ్గుతున్నారు. ఇవాళ దాసర్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు జంబుల శివరాంరెడ్డి సహా పలువురు నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరారు. ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్... పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం %- % మహానగరంగా అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి బహుమతిగా ఇద్దామని సూచించారు. భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# సీజేఐ పైన దాడి ఖండిస్తూ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా




- దళితుడైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తూ..జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా.
- జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం.
- పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా.

**నేటి సాక్షి వికారాబాద్ :**సీజేఐ గవాయి ఒంటరివాడు కాదని అతనికి వెనుక దళితులు పీడత వర్గాల శక్తులు బలంగా ఉన్నాయని గుర్తించుకోవాల్సిందిగా. ధర్మం ముసుగులో అధర్మాలు చేస్తున్న రాజ్యాంగ చట్ట వ్యతిరేక శక్తుల దాడులను తిప్పి కొట్టాలి దళితుడైన బిఆర్ గవాయి దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టుకు చీఫ్ జస్టిస్ కావడం జీర్ణించుకోలేని ఈ దేశంలో ఉన్న అధర్మవాదులు వాదులకు కంటగింపు అయిందని ఎమ్మార్పీఎస్ గుర్తుచేస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం అదేవిధంగా అత్యంత పెద్ద న్యాయ వ్యవస్థ అయినటువంటి సుప్రీంకోర్టు దానికి ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న బియర్గవై గారి పైన దాడి చేయడం ముమ్మాటికి దేశద్రోహమే. ప్రజాస్వామ్యం అంటే గిట్టని వాళ్లు రాజ్యాంగాన్ని గౌరవించని వాళ్ళు ఈ దేశా న్యాయవ్యవస్థను అంగీకరించని వాళ్ళు ఇలాంటి దుశ్చర్యలకు పాలు పాల్పడుతున్నట్లు మనకు రుజువు అయితుంది. ఈ దేశ పాలకవర్గాలకు నిజంగా ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగం పైన న్యాయ వ్యవస్థ పైన గౌరవం చిత్తశుద్ధి ఉంటే ఆ బూటు విసిరిన న్యాయవాదిపై దేశద్రోహం కేసు పెట్టి శిక్షించాల్సిందిగా మా పీడిత వర్గాల నుంచి, ప్రజాస్వామ్యవాదులుగా రాజ్యాంగాన్ని గౌరవించేవారుగా న్యాయవ్యవస్థలపై నమ్మకం ఉన్న పౌరులుగా ఈ దేశభక్తులమైన మేము డిమాండ్ చేస్తూ..సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు తో ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భరత్ కుమార్ మహిళా నాయకురాలు పుష్పరాని, సి ఏచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, మంజుల, పద్మమ్మ సునీత, ఎమ్మార్పీఎస్ వివిధ మండలాల ఇన్చార్జులు అధ్యక్షులు శ్రీశైలం బంట్వారమ్, యాలాల్- సూర్య ప్రకాష్, పూడూర్- యేసు, పరిగి- రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పురస్కారాలు అందుకున్న నారాయణపేట జిల్లా వాసులు



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 13 :** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర టి ఆర్ఎస్ఎంఏ (ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్ అవార్డులను హైదరాబాద్ పంజాగుట్ట ఆడిటోరియం లో అందించారు. నారాయణపేట జిల్లా నుంచి కృష్ణగోకులం స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి తో పాటు శ్రీహంసవాహిని స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్ లు ఎంపికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించి, బొకే, జ్ఞాపిక అందజేశారు. కార్పొరేట్ పాఠశాలల కంటే బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లో చక్కటి బోధన జరుగుతుందని, చదువుతోపాటు క్రమశిక్షణ, మానవత విలువలు అందిస్తున్నారని గుర్తు చేశారు. నేటి కాలంలో విద్యను పొందే విద్యార్థులు వారి జీవితంలో స్థిరపడే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి జయసింహ గౌడ్, గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

# నేడు పుంగనూరులో జాబ్ మేళా



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** నియోజకవర్గ కేంద్రమైన పుంగనూరులో ఈనెల 14న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం తెలిపారు పుంగనూరు ప్రభుత్వ ఐటిఐ నందు జరిగే జాబ్ మేళాలో 10 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయి అన్నారు ఆసక్తి గల యువతీ యువకులు ముందుగా ప్రభుత్వ పోర్టర్లో నమోదు చేసుకొని అలాట్మెంట్ ఆర్డర్తో రావాలన్నారు

# బీసీ హక్కులకై పోరాటం.. పల్నాటి యాదయ్య

బీసీలకు 42 శాతం రిజ పల్నాటి యాదయ్యర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్.. పల్నాటి యాదయ్య




**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ... బీసీలకు 42% రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన శంషాబాద్ లో నిరసన కార్యక్రమం చేయబోతున్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క నిరసన కార్యక్రమానికి సిపిఐ పార్టీ ప్రజా ప్రతినిధులందరూ బీసీ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ యొక్క నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు

# కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి కి ఘన సన్మానం



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 13 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో జరిగిన, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ఎన్నికల భాగంగా, కార్యకర్తలకు, నాయకుల అభిప్రాయ సేకరణకు ఏఐసీసీ పరిశీలకులుగా విచ్చేసినటువంటి కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## డీసీసీ అధ్యక్ష పదవీ ఎన్నిక కోసం అందరి అభిప్రాయాలు సేకరణ

**ఐసీసీ పరిశీలకులు వి.నారాయణ స్వామి**



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 13 :** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీతో పాటు కార్యకర్తలను ముందుండి నడిపించే వ్యక్తి కే జిల్లా అధ్యక్ష పగ్గాలు అందించాలని మరికల్ మండల కేంద్రంలో శ్రీ సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో మరికల్,ధన్వాడ మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లా అధ్యక్షుల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు దాని కోరకు పార్టీ నాయకుల నుంచి జిల్లా అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను, అభిప్రాయాలను స్వీకరించి నివేదిక రూపంలో పార్టీ అధిష్ఠానానికి ఇవ్వనున్నారు. ఐసీసీ పరిశీలికులు పరిశీలికులు సత్యనారాయణ స్వామి, కాంగ్రెస్ పార్టీ పేట డిసిసిబి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, నారాయణపేట జిల్లా నాయకులు ఎస్,సూర్య మోహన్ రెడ్డి, చిట్టెం మాధవరెడ్డి, వెంకటరామరెడ్డి, ఉంగరాల వెంకటరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, సుదర్శన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్ రెడ్డి కుమార్ రెడ్డి నాయకులు రామకృష్ణారెడ్డి, పెంట మీద రాఘవేంద్ర, చెన్నయ్య, ధన్వాడ, మరికల్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**ప్రజాస్వామ్య రక్షణే కాంగ్రెస్ ధ్యేయమని వ్యాఖ్య**




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని దేవేందర్ నగర్ మైనారిటీ నాయకులూ ఆఫ్జల్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్నీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మిదాగా ప్రారంభించారు అనంతరం నిర్వహించిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . హన్మంతన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి ఓటు పవిత్రం ప్రతిస్వి ఓటరుని హక్కు రక్షించటం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవు కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, అలేటి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రావు ,అజయ్, షఫీ, గఫ్ఫార్, రెహానా బేగమ్, కౌసల్య, అజామ్, జమీర్, మహేష్, కాజా, రవి చారి, మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం అందించాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాలల్లో భాగంగా అర్బన్ సిడిపిఓ మమత ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని అన్నారం సెక్టార్ పరిధిలోగల వెంకటాద్రిపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలాల్లో భాగంగా సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ, చిన్నారులు తిసుకునే పోషకాహారం, రక్తహీనతకు గురి కాకుండా తీసుకునే ఆహారాలు గురించి, తల్లులు, పిల్లలకి, అలాగే కిశోర బాలికలు రుతుచక్రం సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి.సాగరయ్య మాట్లాడుతూ, పిల్లలు అందరూ చిరు ధాన్యాలు పైన అవగాహన కలిగి ఉండాలని, కేవలం వరి అన్నమే కాకుండా, అన్ని రకాల చిరు ధాన్యాలు పోషకాహారంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కవిత, సునీత, శారద, యశోద, నసీమా, సుల్తానా, ఆయమ్మ, సైదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు దస్తగిరి శైలజ, గ్రామస్తులు, తల్లులు మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 56 దరఖాస్తుల స్వీకరణ

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము జిల్లా కార్యాలయాల సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి లో 56 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్,ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడున జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ దాడిని ఖండించిన రావుగళ్ల బాబు మాదిగ



- **సుప్రీంకోర్టు చీఫ్ జడ్జిస్ బిఆర్ గవాయి పై దాడిని ఖండించిన.. రావుగళ్ల బాబు మాదిగ**
- **నిందితులపై క్రిమినల్ కేసులు పెట్టాలి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:** ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ మాట్లాడుతూ...సిజే గవై మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి గపై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలి.దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేసి కఠినంగా శిక్షించాలి.చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే. గవాయి మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు మహాధర్నా.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తెలిక తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారణ ఆయుధం ఉ ంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవాలని, పత్రికల్లో వచ్చిన వార్తలను అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసి స-ుమోటోగా న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ భావించి క్రిమినల్ కేసులు బుక్ చేసి శిక్షించాలని అన్నారు గవాయిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ మా పోరాటం ఆగదని, 17న దేశ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మండల కార్యాలయాలను ముట్టడిస్తామని, 22న ఛలో హైదరాబాద్ తో భారీ నిరసన ప్రదర్శన ర్యాలీని చేపట్టి ఆందోళన నిర్వహిస్తామని, అనంతరం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గడ్, పాండిచ్చేరి, డిల్లీ రాష్ట్రాల్లో ఆందోళన నిర్వహించి ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తృతం చేస్తూ న్యాయ వ్యవస్థను, భారత రాజ్యాంగాన్ని దాడులకు పాల్పడే వ్యక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉ ధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బక్కని రవి మాదిగ, బొర్ర రవి మాదిగ, విహెచ్పిఎస్ శ్రీనివాస చారి, కొత్తూరు రమేష్ మాదిగ, ఐత రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జుట్టు సతీష్ మాదిగ, ములి మహేష్ మాదిగ, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, నాగభూషణ్ మాదిగ, కిన్నెరి రాజు మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, అబ్బు రమేష్ మాదిగ, మహేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ , సింగ్గదాసరి నరేష్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, ఇంటికల రాజు మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీను మాదిగ మహేష్ మాదిగ తదితరులందరూ పాలుగోన్నారు

## భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ఈవో తో కలసి పరిశీలించిన ప్రభుత్వ విప్..**



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు.. వారు మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్య 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నయని తెలిపారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రాజన్న ఆలయం బంద్ అనేది ఆ వాస్తవమని ప్రతినిత్యం రాజన్నాలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు.రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం అన్నారు. వారి వెంట ఈవో రమాదేవి ఈఈ రాజేష్ డిఈ రఘునందన్ ఏ ఈ ఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులు ఉన్నారు..

## ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం



- **ఓటు చోరీకి వ్యతిరేకంగా.కాంగ్రెస్ పార్టీ పోరాటం.సంతకాల సేకరణలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి**

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 :** దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీని అరికట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన స్టాప్ "ఓటు చోరీ" సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృత స్థాయిలో కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్ట్ స్టాప్ పరిధిలో నిర్వహించిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి ఓటు పవిత్రం ప్రతిస్వి ఓటరుని హక్కు రక్షించటం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, భరత్ గౌడ్, పిల్లి ఆంజనేయులు, రవీందర్, శ్రీనివాస్ చరి,వేణు గౌడ్, అరుణ్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సంజీవ రెడ్డి, ఆర్ కె, అఖిల్, మురళి, రాజేష్, మహిళ అధ్యక్షురాలు స్వాతి, చంద్రకళ, అనిత రెడ్డి, సునీత, లలిత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
14 అక్టోబర్ 2025


# సమస్యలపై పోరాటాలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల నాయకులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 20 నెలలుగా గ్రామాలలో పాలన వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు నెలకొన్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్య వీధి దీపాలు అస్తవ్యస్తంగా మారాయని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు జరిపి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాటాలు చేసి ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు చౌగాని వెంకన్న, వెంకటేశ్వర్లు, సైదమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక



## జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి చంద్రయ్య

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి నూతన కార్యవర్గమున ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులుగా బొమ్మకంటి చంద్రయ్య,కార్యదర్శి ఎల్ల వేణు,ప్రభుత్వ ఉద్యోగలు,ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వంచే గుర్తించబడి జిల్లా స్థాయి సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వం కలిగి వుండి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే అధికారిక సమావేశాలకు అర్హత కలిగి ఉన్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అనుబంధ జిల్లా శాఖ జగిత్యాల జిల్లా కార్యవర్గంలన సాగు కాలపరిమితి ఈ నెల 19 వ తేదీతో ముగియనున్నందన కేంద్ర సంఘం ఆదేశాల మేరకు గత నెల 14 వ తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబడి తేది. 12-10-2025 సంఘం కార్యాలయం యందు జిల్లా సంఘం అధ్యక్షులు బి. చంద్రయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సర్వసభ్య సమావేశములో 2025- 2028 మూడు సంవత్స రములకు నూతన కార్యవర్గమున ఎన్నుకున్నట్లు ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రొసీడింగ్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా స్థాయి అధికారులందరికి పంపినట్లు జిల్లా సంఘం అధ్యక్షులు బి. చంద్రయ్య, కార్యదర్శి ఎల్ల వేణు తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల శాశ్వత నియామకాలను ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీక రించాలని, కారుణ్య నియామాల విషయంలో 5 శాతం నిష్పతి విధానాన్ని ఎత్తివేయాలని, నిత్యావసర వస్తువుల కొనునుగోలు శక్తి పడిపోయిందని, ఉద్యోగులకు ఇవ్వవలసిన కరువు భత్యం ఇవ్వాలని, విద్యార్హతలున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, పలు తీర్మానాలను ఆమోదించినట్లు ప్రకటనలో తెలిపారు. కార్యవర్గం సహాయ అధ్యక్షులు,ముజాహిద్ ఖాన్ ప్రధాన కార్యదర్శి ఎల్ల వేణు,వీరన్న ఉప అధ్యక్షులు గంగరాజు ఉప అధ్యక్షులు ,నారాయణ సంయుక్త కార్యదర్శి, ఎండీ. యూసఫ్ సంయుక్త కార్యదర్శి పలువురు పాల్గొన్నారు

# ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

## నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 13 :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం వెంటనే పరిష్కరిం చాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు పోలీసు అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలో వివిధ మండలాల నుండి 04 ఫిర్యాదులు రాగా వాటిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్లో మాట్లాడి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టబడి ఉంటారని ప్రతి ఒక్కరూ చట్టపరమైన మార్గాల్లోనే తమ సమస్యలు తెలియజేయాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు వాటిపై జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు



## - సీఈఓ ఆవుల చంద్రశేఖర్ వెల్లడి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి అక్టోబర్ 13 :** ఔషధ మొక్కల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీ (అటానమస్) బోటనీ విభాగంలో సోమవారం ఆయన అతిథి ఉపన్యాసమిచ్చారు. "ఔషధ మొక్కలు - ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యతను గురించి చక్కగా వివరించారు. ఈ రంగంలో విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరావు, బోటనీ విభాగాధిపతి ఏ. సురేఖ, పూర్వ అధిపతి డాక్టర్ ఎం. నాగరాజు, ఫ్యాకల్టీలు డాక్టర్ ఎం. సుధాకర్, డాక్టర్ కె. సుజాత, ఎస్.వి ఆయుర్వేద కళాశాల సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పవన్ కుమార్, శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరంఔషధ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కాలేజీ ప్రాంగణంలో సీఈఓ ఆవుల చంద్రశేఖర్ పరిశీలించారు. హెర్బల్ గార్డెన్ ను కూడా ఇక్కడ అభివృద్ధి చేయవచ్చని సూచించారు. ప్రాంగణంలో ఇప్పటికే ఉన్న మొక్కలను గుర్తించి వాటికి సంఖ్యలు కేటాయించాలని, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఔషద మొక్కలు, హెర్బల్ నర్సరీ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలను పంపితే, ఆ ప్రాజెక్టుకు రూ. 6.25 లక్షల నిధులను మంజూరు చేయడానికి సీఈవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ అతిథి ప్రసంగం ఎంతో విలువైందన్నారు. ప్రత్యేకించి బోటనీ విభాగానికి, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఔషధ మొక్కల విలువను గుర్తించేలా, ఆధునిక విజ్ఞానాన్ని ఉపాధి అవకాశాలను వివరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

# ఓటు చోరి వ్యతిరేకంగా సంతకం ప్రచారం

## కాంగ్రెస్ యువనేతలు బోంగునూరి కిషోర్ రెడ్డి, చరణ్ కౌశిక్ పాల్గొన్నారు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర య-ువనాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి , టిపిసిసి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్ , కావలి గణేష్ ,నవీన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా బొంగునూరి కిషోర్ రెడ్డితో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు.

# కేబుల్ బ్రిడ్జి పై రోడ్డును వేయాలి

## ఏఐఎఫ్‌బీ జిల్లా కార్యదర్శి శేఖర్



**నేటిసాక్షి, కరీంనగర్ :** కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి పై రోడ్డును వేయాలని, ల్కైటింగ్‌ను ఏర్పాటు చేయాలని ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ కేబుల్ బ్రిడ్జి పై ఉన్న గుంతలతో ఇప్పటికే 15 దాకా ప్రమాదాలు జరిగాయని, ముగ్గురు చనిపోయారన్నారు. కోట్లాది రూపాయలతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో అంతులేని అవినీతి జరిగిందని, ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా చేసిన అభివృద్ధి సున్నా అని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి కేబుల్ బ్రిడ్జి చౌరస్తా వద్ద హైమాస్ట్ ల్కైట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూత్ రాష్ట్ర నాయకుడు ఆవుల ఆదిత్య ఆధ్వర్యంలో కేబుల్ బ్రిడ్జికి పట్టిన దరిద్రం పోవాలని గుమ్మడికాయతో దిష్టి తీశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత, నాయకులు సాయిఅనురాగ్, ఆనంద్, శ్రవణ్, పవన్, రఘు, సాయికిరణ్ రెడ్డి, సాయికిరణ్‌రావు, పవన్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల బ్రిడ్జి వద్దకు వెళ్లి చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు

## ఎన్ డి ఆర్ ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టిన కొల్చారం పోలీసులు



**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా. కొల్చారం :** కొల్చారం: ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొల్చారం పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ (23) సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయలో చేపలు పట్టడానికి వెళ్ళాడు. అదుపుతప్పి నది లో పడి గల్లంతయ్యాడు. వెంటనే సమాచారాన్ని స్థానిక జాలర్లు కొల్చారం పోలీసులకు అందించడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పిలిపించి యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఖని లో గుండా మల్లేష్ కు ఘన నివాళులు

- నల్ల బంగారు నేలపై విరబూసిన ఎర్రని మందారం కామ్రేడ్ గుండా మల్లేషన్న
- మల్లేషన్న ఆశయాలను కొనసాగిస్తాం.
- సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్)**

అలుపెరుగని పోరాట యోధుడు పేదల పెన్నిధి కమ్యూనిస్టు అగ్రనేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని భాస్కర్ భవన్ లో సోమవారం సిపిఐ నగర సమితి, ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్, ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి కామ్రేడ్ రంగు శ్రీనివాస్ ముందుగా గుండా మల్లేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్ లతో కలిసి సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే. కనక రాజ్ మాట్లాడుతూ... కామ్రేడ్ గుండా మల్లేష్ నిరుపేద కుటుంబంలో జన్మించి 1966లో సిపిఐ పార్టీలో చేరి అనేక కార్మిక కర్షక యువజన పోరాటాల నిర్వహించి అంచలంచెలుగా ఎదిగి సిపిఐ శాసనసభ్యులుగా నాలుగుసార్లు గెలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారని అన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ ప్రభంజంలో సైతం అసిఫాబాద్ నుండి సిపిఐ ఎమ్మెల్యేగా గెలిచాడని తెలిపారు. మూడుసార్లు ఆసిఫాబాద్ నుండి ఒకసారి బెల్లంపల్లి నుండి శాసనసభ్యునిగా ఎన్నికై సిపిఐ పక్ష నాయకునిగా పనిచేశారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం కావాలని గొంతెత్తి నినదించి శ్రీకృష్ణ కమిటీ ముందు ప్రత్యేక తెలంగాణ ఇవ్వాల్సిందేనని కమ్యూనిస్టు పార్టీ తరఫున నివేదికను సమర్పించి ఢిల్లీకి వెళ్లి తన వాదనలను గట్టిగా వినిపించాడని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందంటే కామ్రేడ్ గుండా మల్లేష్ అన్న కృషి పట్టుదల వల్ల కమ్యూనిస్టు పార్టీ పోరాటం వల్లనేనని వారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత హక్కుల పోరాట సమితి నీ ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో దళితుల పట్ల జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఆజాత శత్రువుగా, నిరుపేదల పెన్నిధిగా నియోజకవర్గ ప్రజల ఆప్తమిత్రునిగా ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులు గా ఆదరించే మంచి మనసున్న మల్లేషన్న ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, చేసిన త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేస్తూ పార్టీని ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మడికొండ ఓదేమ్మ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మార్కాపురి సూర్య, జిల్లా సమితి సభ్యులు మాటే టి శంకర్, టి . రమేష్ కుమార్,నాయకులు పడా ల కనక రాజ్,గండి ప్రసాద్, వెంకట రెడ్డి, ప్రభుదాస్, మా మానాల శ్రీనివాస్ ,జగన్ ,ఆసాల నవీన్,సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 13) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు 59వ జన్మదిన పురస్కరించుకొని సోమవారం స్థానిక గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్లో సాతరాజుల సుమన్, బోల్లి స్వామి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజాధారణ పొందిన గొప్ప నాయకుడు పీఎస్ఆర్ అని, తను రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సంజీవని హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి రాజేశం, పొలం ప్రసాద్, సందినవేని రాజేందర్, పొలం స్వామి, చిలుముల రాజేంధర్, బుచ్చయ్య, మల్లేశం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్పీ..!

**ప్రమాదంలో గాయడపడిన వ్యక్తి ని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు...**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్ లో ప్రమాదం గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటు వైపు వెళ్తున్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ గారు అట్టి వ్యక్తిని గమనించి తన వాహనాన్ని అపి పైలెట్ వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి సకాలంలో తరలించి వైద్యం అందేలా చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ సురేంద్ర నాయుడు మృతి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని సి.రామాపురం విల్లాస్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన మాజీ



సర్పంచ్, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లెక్కల సురేంద్ర నాయుడు(63) దుర్మరణం పాలయ్యారు. తిరుపతి రైతు బజారు లో తను పండించిన కూరగాయలు విక్రయించి తన బైక్‌పై స్వగ్రామానికి ప్రయాణిస్తుండగా, వెనుక నుంచి అతి వేగంగా టిప్పర్ వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేంద్ర నాయుడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# ప్రజా మద్దతుతో కార్మిక ఉద్యమాలు




- బిజెపి పాలనలో కార్మికచట్టాలకు ప్రమాదం...
- 'సిటు' జిల్లా మహాసభల్లో సిహెచ్ నర్శింగరావు...
- ఉత్సాహపూరితంగా ప్రతినిధుల చర్చలు...


**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** 'ప్రజామద్దతును కూడగట్టుకుని భవిష్యత్ కార్మిక ఉద్యమాలను తీవ్రతరం చేయాల్సిన ఆవశ్యకత ఉంది' అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్శింగరావు పిలుపునిచ్చారు. కేంద్రంలో మతతత్వ బిజెపి పాలన కార్మికులను విభజించి పాలించు అన్న రీతిలో సంస్కరణలను తీసుకొచ్చి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశంలో కార్మికుల పక్షాన నీతిగా, నిజాయితీగా నికరంగా సమరశీల పోరాటాలు చేస్తున్న సంఘం 'సిఐటియు' మాత్రమేనన్నారు. సిఐటియు తిరుపతి జిల్లా 8వ మహాసభ పుత్తూరు పట్టణంలో ఉత్సాహపూరితంగా సోమవారం ఉదయం ప్రారంభమయ్యింది. గేట్‌పుత్తూరు సమీపంలోని విఎస్ఎన్ కల్యాణ మండపంలో (కామ్రేడ్ కుప్పానాయుడు ప్రాంగణం) ఉదయం 9 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది. పుత్తూరు పట్టణ సీనియర్ నేత సుబ్రమణ్యంపిల్లై సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుప్పానాయుడు, సీతారాం ఏచూరి చిత్రపటాలకు నివాళి అర్పించారు. అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది. సాయంత్రం 4 గంటలకు రైల్వేస్టేషన్ నుంచి అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, గేట్‌పుత్తూరు మీదుగా విఎస్ఎన్ కల్యాణమండపం వరకూ ర్యాలీ సాగింది. బహిరంగసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్శింగరావు మాట్లాడుతూ మతతత్వ బిజెపి పాలనలో దేశరక్షణ సాధ్యం కాదన్నారు. కార్మిక రాజ్యంతోనే ఈ దేశ సుపరిపాలన, దేశరక్షణ సాధ్యమన్నారు. కార్మిక రాజ్యాన్ని సాధించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరుస్తూ ఐక్య ఉద్యమాలకు తెరదీయాలన్నారు. సామ్రాజ్యవాదానికి నాయకత్వం వహిస్తున్న అమెరికా చేస్తున్న విధానాలపై 'జి7' దేశాల్లోనూ వ్యతిరేకత మొదలయ్యిందన్నారు. ముఖ్యంగా ట్రంపు విధిస్తున్న సుంకాల భారంతో దేశంలో, రాష్ట్రంలో పౌల్ట్రీ, ఆక్వా, వస్త్ర, పాడి పరిశ్రమ తదితర రంగాలన్నీ పూర్తిగా దెబ్బతింటాయన్నారు. కొన్ని కోట్ల మంది భారీగా నష్టపోతారన్నారు. అయితే ట్రంపు విధిస్తున్న సుంకాలపై ఎదిరించే దమ్ము, ధైర్యం మోడీకి లేదన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మతతత్వ ప్రభుత్వంలో ప్రమాదం ఏర్పడిందన్నారు. మేధావులను, సామాన్య మధ్యతరగతి ప్రజలను కదిలించి రోడ్లపైకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గాంధీని చంపిన గాడ్సే విగ్రహాన్ని పార్లమెంట్‌లో స్థాపించిన బిజెపి సర్కారుకు దేశభక్తి ఏమాత్రం ఉందో ప్రజలకు వివరించాలన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజరుకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా ఏ ఒక్కరూ బతికి బట్టకట్టే పరిస్థితి లేదన్నారు. శాసనమండలిలో బలం ఉన్నా వైసిపి కార్పొరేట్ల వైపే నిలిచింది తప్ప కార్మికుల శ్రేయస్సును పట్టించుకోలేదన్నారు. మండలిలో ఒక్క పిడిఎఫ్ ఎంఎల్‌సిలు తప్ప ఏ పక్షమూ కార్మికుల పక్షాన నిలబడలేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగుల నుంచి స్కీం వర్కర్ల వరకూ సిఐటియు ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నడిపిందన్నారు. కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా కార్మికవర్గం అల్లాడిపోతుందన్నారు. వారికోసం ఒక్క సిఐటియు తప్ప మరెవరూ అండగా నిలిచిన దాఖలా లేదన్నారు. తిరుమలను వేదికగా చేసుకుని బిజెపి మతతత్వ రాజకీయాలకు తెరలేపిందని, సిఐటియు తప్ప ప్రతిపక్ష పార్టీలు ఎదుర్కొనే పరిస్థితి లేదన్నారు. మూడున్నర సంవత్సర కాలంలో టిటిడిలో అటవీ కార్మికుల పోరాటం చారిత్రాత్మకమన్నారు. శ్రీవారిమెట్టు చిరు వ్యాపారులు నేటికీ పోరాటం కొనసాగిస్తున్నారన్నారు. అయితే ధర్మాన్ని కాపాడాల్సిన టిటిడి వారి పట్ల అధర్మంగా వ్యవహరిస్తోందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్ మాట్లాడుతూ టిటిడిలో సిఐటియు బలమైన సంఘంగా ఎదిగిందని, ఓర్వలేక మతతత్వ బిజెపి ఎర్రజెండాకు తిరుమలలో ఏం పని అంటూ వితండవాదం చేస్తుందన్నారు. బిజెపి చేస్తున్న వాదలనకు ఒక్క సిఐటియు సమర్ధవంతంగా ఎదుర్కొంటుందన్నారు. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, స్థానిక సమస్యలపైనా సిఐటియు ప్రత్యక్షంగా మద్దతు ఇచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవాడలో జరుగుతున్న ప్రమాదాల నివారణలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్పొరేట్లను కాపాడుతున్నారే తప్ప, కార్మికుల గురించి పట్టించుకునే పరిస్థితి పాలకులకు లేదన్నారు. గిట్టుబాటు ధరల కోసం రైతులు, కూలి పెంపుకోసం వ్యవసాయ కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటియు అండగా నిలబడితే గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉద్యమం బలపడుతుందన్నారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడుతో పాటు బృందం సిఐటియు మహాసభలకు సంఘీభావం ప్రకటించారు. ప్రతినిధుల సభలోనూ, బహిరంగసభలోనూ సిఐటియు సంఘాల జిల్లా నాయకులు టి.సుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, వాణీశ్రీ, ఎస్.జయచంద్ర, కెఎల్ఎన్ ప్రసాద్‌రావు, ఆర్.వెంకటేష్, గోల్కొండ వెంకటేశం, మునిరాజా, బుజ్జి, మాధవ్, వేణుగోపాల్, ఎన్‌డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రిసిటీ సమ్మెకు సిఐటియు ప్రత్యక్ష మద్దతు :

మహాసభ తీర్మానం ఈనెల 15 నుంచి ఎలక్ట్రిసిటీలో కాంట్రాక్టు, పర్మినెంట్‌ఉద్యోగులు విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకరంగా, స్మార్ట్ మీటర్లు, విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా సమ్మెలోకి వెళ్లనున్నారు. వీరికి సిఐటియు ప్రత్యక్ష మద్దతు ఇస్తూ మహాసభ తీర్మానం చేసింది. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు అండ్ వర్కర్స్ యూనియన్ చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యదర్శి టి.కుమార్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దేశంలోనే విద్యుత్ కీలకమైందని, గంటసేపు కరెంట్ లేకపోతే ఉండలేని పరిస్థితి. అటువంటి నిత్యావసరమైన విద్యుత్ రంగాన్ని దేవంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యుత్‌ను దశలవారీగా ప్రైవేటీకరించేందుకు సిద్ధమవుతోంది. స్మార్ట్‌మీటర్ల పేరుతో రైతులకు, ప్రజలకు భారాలు మోపేందుకు సన్నద్ధమయ్యింది. కాంట్రాక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అదానికి ధారాదత్తం చేస్తోంది. గత వైసిపి ప్రభుత్వంలో తీసుకొచ్చిన సంస్కరణలనే కూటమి హయాంలోనూ శరవేగం చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయ్యింది. ప్రజలపై మరింత భారాలు మోపనున్నారు. ఈ నేపథ్యంలో సమ్మె తప్ప మరో మార్గం లేదు. 27 వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెలోకి వెళ్లనున్నారు. ఈ తీర్మానాన్ని యునైటెడ్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్‌రెడ్డి బలపరిచారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'పొలం బాట'

**ఏఈ బండి సమ్మయ్య**



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు తమ శాఖ సిబ్బందితో కలిసి పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఈ సమ్మయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం పాతగుడూరు గ్రామంలో విద్యుత్ వినియోగదారులతో కార్యక్రమం నిర్వహించి విద్యుత్ ప్రమాదాలకు కారణాలు, భద్రత చర్యల్లో నిర్లక్ష్యం, అవగాహన లోపంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకమైన పరికరాలు వాడడం, రైతులు వ్యవసాయ మోటార్ల స్టాటర్ల వద్ద భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని, పోలాల్లోని మోటర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని తద్వారా నాణమైన విధ్యుత్ అందుతుందని అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యల పరిష్కారంకు చేపట్టిన పొలం బాట కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిపోయిన స్తంభాలు మారుస్తున్నామని, ట్రాన్స్ఫర్ ల వద్ద ఏమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నామని వివరించారు ట్రాన్స్ఫర్ లపై టోల్ ఫ్రీ నెంబర్ 1912 రాయిస్తున్నామని రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ పథకాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ సింగారపు శ్రీనివాస్, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
14 అక్టోబర్ 2025




# రైతులు బాగుంటేనే దేశం సుభిక్షం



## కేటి దొడ్డి మండలం అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి

**నేటి సాక్షి జోగులాంబ గద్వాల :** రతుల ఆదాయం రెట్టింపు దిశగా ప్రధాని నరేంద్ర మోదీ గారి నూతన పథకాలు ఈరోజు కేటి దొడ్డి మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు జి శ్రీపాద రెడ్డి ఆధ్వర్యంలో రైతుల ఆదాయం పెరగడం కోసం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభించిన సందర్భం గా అందులో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ గారి కృషి వలన జోగులాంబ గద్వాల జిల్లా కు దన్ దాన్య యోజన పథకం ద్వారా 260 కోట్లు మంజూరు అయిన సందర్భంగా ఈ రోజు నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది,ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి మాట్లాడుతూ మొన్న ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా పథకం ప్రారంభించారు.జోగులాంబ గద్వాల జిల్లా రైతాంగానికి లాభదాయకంగా మారనున్న ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన వ్యవసాయ రంగం కోసం రూ. 42 వేల కోట్లు దేశంలోని వ్యవసాయం, దాని అనుబంధ విభాగాల అభివృద్ధి కోసం రూ. 42,000 కోట్లకు పైగా విలువైన రెండు పథకాలు, ఇతర ప్రాజెక్టులకు నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు.రైతులకు సులభతర రుణాలు అందించడం, సాగు ఉత్పాదకత పెంపొందించడం నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచడం ఈ పథకాల ముఖ్య ఉద్దేశాలు. ప్రారంభించిన కీలక పథకాల్లో ఒకటి ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజన (పిఎండిడివై)ఈ పథకం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఒకటి ఇందుకు కృషి చేసిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గారు కి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు..ఈ పథకం రైతుల ఆదాయాన్ని పెంచడం కాక, సాగుకు సంబంధించిన సామగ్రిని అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నారు.పాడి పశువులు, గొర్రెలు, కోళ్ల పెంపకం వంటి అనుబంధ రంగాలపై రైతులు దృష్టి పెట్టాలి.వ్యవసాయ ఉత్పాదకత, నీటిపారుదల, రుణ సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బీంరెడ్డి మైలగడ్డ రాములు ,దేవేందర్ రెడ్డి, అశోక్, శంకర్ నాయక్ సాకలిరగు, కృష్ణా కాంత్, కొండ య్య, కృష్ణ, మొంగ్లి వీరేస్ , తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చు

## డాక్టర్ మునీర్ అహమ్మద్ షరీఫ్




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రతి ఒక్కరు పట్టుదలతో ఇష్టంతో, కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాన్ని సాధించవచ్చని జనయేత్రీ ఫౌండర్, డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే జనయేత్రి ఫౌండేషన్, తెలంగాణలో గ్రూప్-1 ఫలితాల్లో ఉద్యోగాలు పొందిన మధ్యతరగతి మాణిక్యాలను, ఆదివారం జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనయేత్రీ ఫౌండర్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ, మా ఫౌండేషన్ తరపు నుంచి ఉన్నంతలో ఎంతోమందికి ఎన్నో రకాలుగా సహాయం చేయడం, సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందని, అలాగే మిర్యాలగూడ కు చెందిన మట్టిలో మాణిక్యాలైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన జవేరియా (ఏటీవో), వెంకటేశ్ (సిటీఓ) గ్రూప్-1లో ఉద్యోగం పొందారని, కష్టపడి ఉద్యోగం పొందిన వీరు యువతకు ఆదర్శంగా ఉండాలని,



అలాగే ఇంకో పది మందికి వారి గొప్పతనాన్ని తెలపాలని ఉద్దేశంతో ఘనంగా వారిని సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, ఎంతో కష్టపడి గ్రూప్-1 లో ఉద్యోగం సంపాదించడం జరిగిందని, మా కలను కష్టపడి నెరవేర్చుకున్నామని, ప్రతి ఒక్క యువత కూడా కలలుకని తమ కలను సాకారం చేసుకోవాలని కోరారు. అలాగే మాకు సత్కారాన్ని ఏర్పాటు చేసినటువంటి సామాజికవేత్త డా.మునీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్, కార్యదర్శి తాజ్ బాబా, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోజు యాదగిరి, పోగుల సందీప్, షాహిర్, రఫీ, అవిరేండ్ల సందీప్, అమీర్, షరీఫ్, ఫహీం, శ్రీనివాస్ రెడ్డి, రాజు గుప్తా, మోయిస్, సైదులు, సోహైల్, రషీద్, జరీనా, సన తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల కఠిన చర్యలు

- **తోటపల్లిలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల కఠిన చర్యలు**
- **ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి అక్రమ డంపులు గుర్తిస్తున్న బెజ్జంకి పోలీసులు**



**నేటి సాక్షి, బెజ్జంకి:**మండలంలోని తోటపల్లి గ్రామ పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ, ప్రతి గల్లీ లో, పరిశీలిస్తూ, అనుమానాస్పద ప్రదేశాలలో ఉన్న అక్రమ ఇసుక నిల్వలను గుర్తిస్తున్నారు. బెజ్జంకి ఎస్సై బి. సౌజన్య నేతృత్వంలో ఈ తనిఖీలు జరుగుతున్నాయి. ఇప్పటికే గుర్తించిన కొన్ని ప్రదేశాలలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని, వాటిని తరలించడానికి ఉపయోగించిన వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కి తరలించే చర్యలు కూడా ప్రారంభించామని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా గావించేవారిని ఉపేక్షించేది లేదని,ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్థులు ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్సై కోరారు.

# చెవిరెడ్డిపై చెక్కుచెదరని అభిమానం..!

## పాకాల నుంచి విజయవాడ వరకు యాత్ర



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై అభిమానం చెక్కు చెదరలేదు.. ఆయనను గత 118 రోజులుగా అక్రమ లిక్కర్ కేసులో అరెస్టు చేసి జైలులో బంధించగా చంద్రగిరికి చెందిన పార్టీ నేతలు, ప్రజలు ఆయనను చూడటానికి వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. చెవిరెడ్డిని చూసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి నాయకులు అందరూ విజయవాడకు యాత్ర చేస్తున్నారు. ప్రతి వాయిదాకు కోర్టు వద్దకు చేరుకుని చెవిరెడ్డికి మీ వెంట మేమున్నామన్న ధైర్యం కల్పిస్తున్నారు. తాజాగా పాకాల మండలంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున విజయవాడ కోర్టు వద్దకు యాత్రగా బలయుదేరి వెళ్లారు. ఈనెల13వ తేదీన సోమవారం విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు చెవిరెడ్డిని తీసుకువస్తారని ముందుగానే తెలియడంతో ఆ పార్టీ నేతలు రైళ్లు, కార్లు, బస్సుల్లో వందలాదిగా అక్కడకు చేరుకున్నారు. కోర్టు వద్దకు వెళ్లిన పాకాల నేతలు అందరినీ చెవిరెడ్డి ఆప్యాయంగా పలుకరించారు. అంతకు ముందు చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలను కలుసుకున్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో మునిగి యువకుడు మృతి



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 13:** చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సర్దగాని రాజు (35) అనే యువకుడు గ్రామంలోనే టెంట్ హౌస్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా సోమవారం తన కులానికి చెందిన ఇద్దరి దశదినకర్మ కార్యక్రమానికి గ్రామంలోని మహాసముద్రం చెరువు కట్టకు తలనీలాలు తీసుకోవడానికి వెళ్లారు. తలనీలాలు తీసుకుని స్నానం కోసం చెరువులోకి దిగిన రాజు ప్రమాదవశాత్తు నీట మునిగారు. వెంటనే కుటుంబ సభ్యులు నీట మునిగిన రాజును బయటకు తీయడంతో అప్పటికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకొని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కూతుర్లు విక్షిత హసీని, కొడుకు నితిన్ ఉన్నారు.

# గాజులరామారం కాలనీ సమస్యలపై ఈటల రాజేందర్‌కు వినతి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాజుల రామారం డివిజన్ షిరిడీ హిల్స్ కమిటీ మెంబర్స్ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాటు కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది.